క్లుప్తంగా

వైద్యాధికారులు బాధ్యతల స్వీకరణ




నాగిని, సౌమ్యారెడ్డి   సీతామహాలక్ష్మి

నేరేడుచర్ల : నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులుగా వున్న నాగిని, సౌమ్యారెడ్డి, పెంచికల్‌దిన్న వైద్యాధికారిగా సీతామహాలక్ష్మిలు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నేరేడుచర్లలో పనిచేసిన వైద్యాధికారి ఏ.నాగయ్య రంగారెడ్డి జిల్లా ఎలిమినేడు పీహెచ్‌సీకి బదిలీ కాగా ఆయన స్థానంలో హైదరాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్న నాగిని, సౌమ్యారెడ్డిలు ఇక్కడికి బదిలీపై వచ్చారు. అదే విధంగా పెంచికల్‌దిన్న పీహెచ్‌సీ వైద్యాధికారిగా పనిచేసిన హరికిషన్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సీతామహాలక్ష్మి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక




కందిబండ వాసంతి   గరిణే రాధిక

నేరేడుచర్ల : ఆర్యవైశ్య సంఘం నేరేడుచర్ల పట్టణ మహిళా నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవానీల సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షురాలిగా కందిబండ వాసంతి, ప్రధాన కార్యదర్శిగా గరిణే రాధిక, కోశాధికారిగా పొలిశెట్టి సరస్వతిలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గెల్లి మహాలక్ష్మి, వాసవీ క్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని సుధా బ్యాంక్ కార్యాలయంలో ఈనెల 5న నిర్వహించే ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, డైరెక్టర్ భువనగిరి భాస్కర్ కోరారు. మంగళవారం స్థానిక బ్యాంక్‌లో విలేకరులతో మాట్లాడారు. సుధా బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.


బూరుగడ్డలో ధనుర్మాస పూజలు



వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస మార్గాలి ఉత్సవాలను పురస్కరించుకుని 19వ రోజు మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతమావళి, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి పల్లకీసేవ, తరదిర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, వికాస తరంగిణి అధ్యక్షురాలు కొత్త కళావతి, మాజీ ధర్మకర్తలు యరగాని రామస్వామి, రాగం లింగయ్య, కిరణ్‌గౌడ్, కనకయ్య, గురుస్వామి, గోపాల్, లింగయ్య, మల్లయ్య, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

పెన్‌పహాడ్ : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గడ్డిపల్లిలో అగ్రికల్చర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు వరిలో యాజమాన్య పద్ధతులపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థులు సత్య, రాజేష్, రవి, సంతోష్, బలరామ్, శినందు, రైతులు వేణు, సుధాకర్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయం



హుజూర్‌నగర్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి, మహిళలు



మునగాల : సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులతో జనవిజ్ఞాన వేదిక సభ్యులు



నడిగూడెంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్యోతి, తదితరులు



హుజూర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న బీఎస్‌పీ నాయకులు



గరిడేపల్లి : మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న హెచ్‌ఎం

కోదాడ : సావిత్రీబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని బీఎస్పీ నాయకుడు పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోదాడలోని రంగా థియేటర్ చౌరస్తాలో సావిత్రీబాయి పూలే 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలికల పాఠశాలలో పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కందుకూరి ఉపేందర్, పిడమర్తి దశరథ, సాలె రామారావు, చింతల రమేష్, శ్రావణ్‌కుమార్, జ్యోతి పాల్గొన్నారు.

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో..

కోదాడఅర్బన్ : కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సావిత్రీబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పెరిక హాస్టల్‌లో సావిత్రీబాయి చిత్రపటానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్సర్ ప్రభాకర్‌వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరుపుకున్నారు. బాప్టిస్ట్ చర్చిలో మున్సిపల్ క్రిష్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యురాలు ఒంటిపాక జానకి యేసయ్య నివాళులర్పించారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : సావిత్రీబాయి పూలే జీవితం మహిళలకు ఆదర్శనీయమని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆ సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు పుల్లమ్మ, లక్ష్మమ్మ, సక్కు బాయమ్మ, నాగమణి, విజయ, ఫాతిమా, మీరాబీ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ అధ్యక్షులు కె.నరసింహారావు, జె.రామస్వామి, ఎం.మట్టపల్లి, ఎ.వెంకటేశ్వర్లు, రమేష్, రవి, అంజి పాల్గొన్నారు.

బహుజన నాయకుల ఆధ్వర్యంలో..

పట్టణంలో బహుజన నాయకులు సావిత్రీబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. అదేవిధంగా డీఎస్ఆర్, జనచైతన్య ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు జె.శ్రీనివాస్, జి.రాంబాబు, న్యాయవాదులు బాలాజీనాయక్, డి.శ్రీనివాస్, బాలకృష్ణ, నారాయణరెడ్డి, బీసీ నాయకులు రామరాజు పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

చింతలపాలెంలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సంఘ సేవకురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు టీవైఎల్ఎస్ స్వామి, చందా రాములు, వెంకటరెడ్డి, వెంకన్న, పార్వతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎస్పీ, సీపీఎం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో

నడిగూడెం : మండల కేంద్రంలో మంగళవారం భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బీఎస్పీ, సీపీఎం, డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్, ఎస్ఐ ఏడుకొండలు, ఏఎస్ఐ జగన్నాథం, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండా భీమయ్య గౌడ్ కంభంపాటి శ్రావణ్ కుమార్, సీపీఎం మండల కార్యదర్శి సత్యనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కిషోర్, బీఎస్పీ నాయకులు చంటి, సోమయ్య, రాజేష్, వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మునగాల : భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 16 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.లోకేష్, ఎంఈఓ సలీం షరీఫ్, మండల నోడల్ అధికారి దండు సీతారామరాజు, షేక్ జాఫర్, సీఆర్పీలు, రిసోర్స్‌పర్సన్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత.. సావిత్రీబాయి పూలే..

దేశంలోని మహిళలకు, విద్యార్థినులకు సావిత్రీబాయి పూలే స్ఫూర్తి ప్రదాత అని జనవేదిక మండల కన్వీనర్ సీహెచ్.సీతారాం, కో కన్వీనర్ పంది జాను అన్నారు. మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం గ్రంథాలయాధికారి డి.లలితాదేవి, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతీబాయి, జమీలబేగం, మాధవీలను ఘనంగా సత్కరించారు. చింతకాయల యల్లయ్య, మీసేవ శర్మ, కోట మన్మధుడు, సురేందర్, సైదులు, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే కృషి మరువలేనిది

గరిడేపల్లి : అట్టడుగు వర్గాల మహిళల చదువుకు, వారి అభ్యున్నతికి సావిత్రీబాయి పూలే చేసిన కృషి మరువలేనిదని హెచ్‌ఎం సీవీ రావు అన్నారు. మంగళవారం మండలంలోని వెలిదండలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కళావతి, సీహెచ్ సువర్ణ, రాజ్యంలను ఘనంగా సత్కరించారు. కేవీ సత్యనారాయణ, బుచ్చారావు, వీరారెడ్డి, గోపి తదితరులున్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని సావిత్రీబాయి పూలే 192వ జయంతిని మంగళవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, మండల కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, రమేష్, ప్రేమ్, సతీష్, సైదులు తదితరులున్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

మండలంలోని కీతవారిగూడెంలో సావిత్రీబాయి పూలే జయంతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్, నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని రాంపురం బీసీ గురుకుల పాఠశాలలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కేవీపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య, కేవీపీఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, గురువయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. పలువురు నాయకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పి ంచారు. ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తరికొప్పుల నాగేశ్వర్‌రావు, వెంకటయ్య, ఉపేందర్, సింహాద్రి ఉన్నారు.



నేరేడుచర్ల : నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు



చిలుకూరు : రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



కోదాడఅర్బన్ : కోదాడలోని బాప్టిస్ట్ చర్చిలో..

ఎంపీ ఉత్తమ్‌కు సన్మానం



ఎంపీ ఉత్తమ్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని గోవిందపురం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో తరగతి గదుల నిర్మాణానికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి రూ.32 లక్షలు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్లు, నాయకులు మంగళవారం ఉత్తమ్‌ను సన్మానించారు. అదేవిధంగా పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాస్ కృష్ణగౌడ్‌ఎంపీ ఉత్తమ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గౌడ సొసైటీ సమస్యలను ఉత్తమ్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొల్లెద్దు దనమ్మ జైలు, కస్తాల శ్రావణ్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, నాయకులు సాముల శివారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లికార్జున్, బెంజిమెన్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ అత్యవసర సమావేశం

నడిగూడెం : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ యం.యర్రయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని రాంపురం రోడ్డులో రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలు మార్చేందుకు బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని కోరారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

మునగాల : పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పానుగోటి కోటయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వాలు డీఏ ప్రకటిస్తాయని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు డీఏలు ప్రకటించిందని తెలిపారు. 2023 జనవరిలో ప్రకటించే సమయం ఆసన్నమైందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మూడు డీఏలు పెండింగ్‌లో ఉంచడం విచారకరమన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలు ఎప్పుడు ప్రకటిస్తుందోనని ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని కోరారు.

మంత్రుల పర్యటనను జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిల నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో రూ.200 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రులు ఈనెల 6న శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా సైదిరెడ్డి గెలిచిన తర్వాత నియోజకవర్గంలో రూ.3500 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, నాయకులు డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, కె.వెంకటరెడ్డి, అబ్దుల్ నబీ, అంజిరెడ్డి, సైదులు, సైదేశ్వరరావు, రాజారావు, వీరభద్రరావు, అన్నెం శౌరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6న నేరేడుచర్లకు మంత్రి కేటీఆర్

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఈనెల 6వ తేదీన ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మంత్రికి స్వాగతం పలుకుతూ చిల్లేపల్లి నుంచి నేరేడుచర్ల వరకు భారీ ర్యాలీ ఉంటుందని, ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కట్టా కళావతి, కౌన్సిలర్లు సాయి, బాషా, నాయకులు నాగేండ్ల శ్రీధర్, చిత్తలూరి సైదులు, వల్లంశట్ల రమేష్‌బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

మఠంపల్లిలో ఇంటింటి ప్రచారం

మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో ఈనెల 6న ఐటీ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ కొండానాయక్, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నవీన్ నాయక్, శేఖరెడ్డి, రామచంద్రయ్య, సురేష్‌గౌడ్ శ్రీనివాస్‌నాయక్, కాశయ్య, తదితరులున్నారు.

సంఘర్ష యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మునగాలలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



మఠంపల్లిలో..

మునగాల : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర పోస్టర్‌ను వారు మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘర్ష్ యాత్రలో ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వి.నాగరాజు, ఎస్‌కె.సైదా, సీహెచ్.వెంకటేశ్వర్లు, జె.తిరపయ్య, ఎల్.భిక్షం పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మఠంపల్లి : రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఈనెల 3 నుంచి 11 వరకు చేపట్టిన ప్రచార యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా పాండునాయక్, సయ్యద్‌రసూమియా, మైసయ్య, వెంకటేష్, వెంకటేశ్వర్లు, అశోక్, వీరస్వామి, రాము, గురువయ్య, తదితరులు పాలన్నారు.

టీఎల్ఎంతో సులభతరమైన బోధన



చిలుకూరు మండల విద్యాధికారి కార్యాలయంలో టీఎల్ఎంను ప్రదర్శిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు



నడిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో టీఎల్ఎంను పరిశీలిస్తున్న ఎంపీపీ జ్యోతి



మోతె : వ్యవసాయ పనిముట్లను ప్రదర్శనలో ఉంచిన ఉపాధ్యాయులు



నేరేడుచర్ల : ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఈఓ చత్రునాయక్

మేళ్లచెరువు : విద్యార్థులకు సులభతరంగా బోధించడానికి టీఎల్ఎం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీపీ పద్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం) మేళా నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఎంపీపీ సందర్శించి మాట్లాడారు. అనంతరం దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదానాయక్, ఉపేందర్, నారపరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసనాభివృద్ధికి టీఎల్ఎం దోహదం

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చత్రు నాయక్ పాల్గొని మాట్లాడారు. అభ్యాసనాభివృద్ధికి టీఎల్ఎం దోహద పడుతుందని అన్నారు. పాఠశాల గేజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎస్. శ్రీనివాస్‌రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.సువర్ణ, వీరనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందజేత

నేరేడుచర్ల : నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బోధనాభ్యాసన పరికరాల (టీఎల్ఎం) మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ టీఎల్ఎం ప్రదర్శించిన మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ చత్రునాయక్.. లయన్స్‌క్లబ్ వారు అందజేసిన మెమొంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ నోడల్ అధికారి సైదానాయక్, హెచ్‌ఎంలు ఎల్. శ్రీనివాస్‌రావు, పరమేశ్వర్, రాఘవరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన..

నడిగూడెం : సృజనాత్మకతతో విద్యార్థులకు బోధన సులభతరం అవుతుందని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. బొమ్మలతో పాఠాలు విద్యార్థులకు తొందరగా అర్థమవుతాయని అన్నారు. కాగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్, ప్రదానోపాధ్యాయులు డాక్టర్.శరత్‌బాబు, శోభన్ బాబు, నర్సింహారావు, కోటేశ్వరరావు, రామారావు, గురుస్వామి, గోవర్ధన్, మీరా, సుజాత, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో టీఎల్ఎం మేళా ప్రారంభం

మునగాల : తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు మండల స్థాయిలో నిర్వహించే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం)ను మండల విద్యాధికారి మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. మండల వ్యాప్తంగా గల ప్రాథమిక పాఠశాలల నుంచి 33 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానం అనే నాలుగు సబ్జెక్టుల్లో దాదాపు 100 టీఎల్ఎంలను ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి దండు సీతరామరాజు, క్లస్టర్ నోడల్ అధికారులు పాల్గొని టీఎల్ఎంలను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, విశ్రాంత ఉపాధ్యాయులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించాలి

మోతె : విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంపై సృజనాత్మకతను పెంపొందించాలని మోతె సర్పంచ్ మెట్టు అలివేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల బోధనాభ్యసన సామగ్రి ప్రదర్శన మేళాను ఆమె ప్రారంభించారు. అనంతరం ఎంపీడీఓ శంకర్‌రెడ్డి, ఎంఈఓ గోపాల్‌రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్ఎం సామగ్రితో విద్యార్థులు తమ ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. 20 ప్రదర్శనలు జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బీఎల్ఎస్ చారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేవీ రామనర్సయ్య, మామిడి శ్రీను, ఎస్ తిర్మలరెడ్డి, నిమ్మల శ్రీను, రమేష్, పాపిరెడ్డి, వీరారెడ్డి, ముంత శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణీయంగా టీఎల్ఎం

చిలుకూరు : చిలుకూరు మండల విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం మండలంలోని ఆయ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) టీఎల్ఎం పరికరాల ప్రదర్శనను ఎంఈఓ సలీం షరీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బొమ్మలను ఉపయోగించి సులభ పద్ధతిలో విద్యార్థులకు బోధించాలని సూచించారు. కాగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన టీఎల్ఎం ఆకర్షణీయంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.